


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

సోమవారం 21 జూలై 2025

పేజీలు - 09



# లక్ష అన్నారు.. లక్ష్యం మరిచారు?

- ఉద్యానపంటల సాగు పెంపుపై ముందుకు పడని అడుగు
- రైతులను ప్రొత్సహించడంలో అధికారులు వెనకడుగు
- ప్రస్తుతం 64,288 వేల హెక్టార్లలోనే ఉద్యాన సాగు
- ఈ ఏడాది 15 శాతం సాగు వృద్ధి కష్టమే

కడపబ్యూరో - మేజర్‌న్యూస్ :

కడప జిల్లాను హార్టికల్చరల్ హబ్‌గా మారుస్తా. జిల్లాలో పండే మామిడి, అరటి, చీని, నిమ్మ వంటి పండ్లతోటలతోపాటు ఇతర ఉద్యానపంటల పెంపకాన్ని ప్రొత్సహిస్తాం. అందుకు అవసరమైన రాయితీలు అందిస్తాం. నిల్వ చేసుకునేందుకు గోడౌన్లు, కోల్డుస్టోరేజీలు నిర్మించి రైతులను ఆదుకుంటాం. ఉద్యాన అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేసి తద్వారా కడపను ఉద్యాన పంటల కేంద్రంగా తీర్చిదిద్దుతా.

వివిధ సందర్భాల్లో సీఎం నారా చంద్రబాబునాయుడు

స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యసాధనలో భాగంగా కడప జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి కృత నిశ్చయంతో ఉన్నారు. ఆయన ఆశయాలకు, లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాలో ఉద్యానపంటల సాగును ప్రొత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం జిల్లాలో 64వేల హెక్టార్ల వరకు వివిధ పంటలు సాగవుతున్నాయి. ఈ ఏడాది లక్ష హెక్టార్లలో సాగు చేయించాలని లక్ష్యంగా నిర్ణయించాం. అందుకు సంబంధించి పెద్ద ఎత్తున రైతులకు ప్రోత్సాహకాలు.. సబ్సిడీలు అందిస్తున్నాం.

జిల్లా సమీక్షల్లో డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా కలెక్టర్

2లో

## నృత్యాలతో ఆకట్టుకున్న చిన్నారులు




8లో



3లో

## వరుణా..కరుణ చూపవా..

## మద్యం తాగి వాహనాలు నడితే కటకటాలే



3లో

# గత పాలనలో అన్ని రివర్స్ పనులు

- అసంపూర్తిగా భవనాల నిర్మాణాలు, రహదారి లేక పోవడం అన్యాయం
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనాలు పరిశీలించిన ఎమ్మెల్సీ



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** గత వైకాపా పాలనంతా రివర్స్ తరహా పాలన కొనసాగిందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం వేంపల్లెలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణంలో ఉన్న నూతన భవనాలను సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ డిగ్రీ కళాశాలకు సంబంధించి రూ. 20 కోట్ల పనుల్లో ఇంకా రూ. 8 కోట్ల పనులు నిలిచి పోయి ఉన్నట్లు తెలిపారు. వీటి గురించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరుకు కృషి చేస్తామన్నారు. ప్రపంచంలో ఎక్కడైనా, ఎదైనా అభివృద్ధి కార్యక్రమం చేపట్టే ముందు మౌలిక వసతులు ..మిగతా 2పేజీలో

## వ్యక్తిగత కక్షతో పెద్దిరెడ్డి కుటుంబాన్ని బాధించేందుకే మిథున్ రెడ్డి అరెస్టు

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వ్యక్తిగత కక్షతో పెద్దిరెడ్డి కుటుంబాన్ని బాధించేందుకే కూటమి ప్రభుత్వం రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేయించిందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. హైదరాబాద్ నుంచి ఆయన విడుదల చేసిన వీడియో ప్రకటనలో మాట్లాడుతూ ..మిగతా 2పేజీలో

# ప్రభుత్వ భూములపై కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు

## అట్లూరు ఇన్చార్జ్ తహసిల్దారు శిరీష



**అట్లూరు, మేజర్ న్యూస్:** అట్లూరు మండలం మాడపూరు రెవెన్యూ గ్రామంలో సర్వేనెంబర్ 1039 నెంబర్ లో గల 11:45 ఎకరాల ప్రభుత్వ భూమిని మాడపూరు సుబ్బయ్య అనే వ్యక్తి ఆదివారం సెలవు దినం కావడంతో రెవెన్యూ అధికారులు ఎవరూ అందుబాటులో ఉండరు అనే ఉద్దేశ్యం తో డోజర్ తీసుకెళ్లి ప్రభుత్వ భూమిలో దాదాపు ఒకటిన్నర ఎకర డోజర్ తో దుక్కు దున్ని చదును చేశాడు అక్కడున్న ఆ భూమి ఎవరి పేరు మీద కూడా లేకపోవడం ఎవరి దగ్గర ఒరిజినల్ పట్టాలు లేనందున గతంలో తహసిల్దారు ఇది ప్రభుత్వ భూమి ఎవరు ఆక్రమించకూడదు అని బోర్డు నాటించారు కానీ ఆదివారం భూ కబ్జా మళ్లీ పునరావృతం కావడం ఆ వ్యక్తి డోజర్ తీసుకెళ్లి చదును చేసి పొలం చుట్టూరా కంపవేసి కంచెవేశాడు ఆదివారం అట్లూరు మండలం మాడపూరు రెవెన్యూ గ్రామంలో ప్రభుత్వ భూమిని భూ కబ్జాకు పాల్పడుతుంటే రెవెన్యూ అధికారులకు కనపడదా అంటూ వాట్సాప్ గ్రూప్ లలో వైరల్ కావడంతో నేటి దినపత్రిక సూర్య విలేకరి అట్లూరు మండల ఆర్ ఐ రమణను వివరణ కోరగా ఆయన .మిగతా 2పేజీలో

## టిడిపి నగర అధ్యక్షులు శివకొండారెడ్డికి
# మాతృవియోగం



కడప రూరల్, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు శివ కొండారెడ్డి తల్లి వెంకట లక్ష్మమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో ఆదివారం తుది శ్వా స విడిచారు. బంధువులు దర్శనార్థం, రెడ్డి కాలనీ రెండవ వీధిలో ఆయన స్వగృహంలో ఆమె పార్టీవ దేహాన్ని ఉంచారు. సోమవారం 10 గంటలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# గత పాలనలో అన్ని రివర్స్ పనులు

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటైన తర్వాతే నిర్మాణ పనులు ప్రారంభిస్తారని, కానీ వైకాపా రివర్స్ పాలన వల్ల భవన నిర్మాణ పనులు దాదాపు పూర్తేనప్పటికీ రహ దారి లేకపోవడం అన్యాయం అన్నారు. మాజీ సిఎం, ఎంపి, వైకాపా నాయకులు, అప్పటి అధికారులకు ముందు చూపు లేకపోవడం శోచనీయమన్నారు. వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి డిగ్రీ కళాశాలను ప్రారంభిస్తామని ఎమ్మెల్సీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత కక్షతో పెద్దిరెడ్డి కుటుంబాన్ని బాధించేందుకే మిథున్ రెడ్డి అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికమని, కేవలం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఆయనను అరెస్టు చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం 13 నెలల పాలనలో అక్రమ అరెస్టు తప్పా ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. అసలు లిక్కర్ స్కాం జరిగి వుంటే కూటమి ప్రభుత్వం అధికారుల ద్వారా ఎందుకు ఇంత వరకు ఒక్క రూపాయిని కూడా సీజ్ చేయలేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై కక్ష సాధింపు చర్యలు జరుగుతున్నాయని తెలిపారు. వ్యక్తిగత కక్షతో పెద్దిరెడ్డి కుటుంబాన్ని బాధించేందుకే మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశారన్నారు. ఆధారాలు లేని కేసులు కోర్టులో నిలబడవన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏ విత్తనం వేస్తోందో భవిష్యత్తులో అదే ఫలం వస్తుందని హెచ్చరించారు.

## ప్రభుత్వ భూములపై కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

**మాట్లాడుతూ మాడపూరు రెవెన్యూ భూమిలో 1039 సర్వే నంబర్ లో డోజర్ తో భూమిని చదును చేసి కబ్జా చేస్తున్నారని మా దృష్టికి రావడంతో అట్లూరు మండల ఎమ్మార్వో సుబ్బలక్షుమ్మ సెలవులో ఉండడంతో ఇన్చార్జ్ తహసీల్దారు శిరీష ఆదేశాల మేరకు నేను కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమి దగ్గరకు మాడపూరు విఆర్ఏ తో కలిసి ఫీల్డ్ విజిట్ చేశానని నేను వెళ్లేసరికి ఒకటిన్నర ఎకరా డోజర్ తో దుక్కు దున్ని చదును చేసి పొలం చుట్టూ కంచెలా కంపవేశారని ఎవరు చేశారని ఆరా తీయగా మాడపూరు సుబ్బయ్య అనే వ్యక్తి చేశాడని తెలిసింది అతనిని చదును చేసిన పొలం దగ్గరికి రమ్మని పిలవడంతో ఊరిలో అందుబాటులో లేడని తెలియడంతో అతనితో ఫోన్లో మాట్లాడానని మీ దగ్గర పొలం తాలూకు ఏం ఆధారాలు ఉన్నాయని ఒరిజినల్ పట్టాలు గాని నీ పేరుతో ఆ సర్వే నంబర్ లో గల భూమి ఉండేటట్టుగా ఏమైనా పత్రాలు చూపించాలని కోరానని తెలిపాడు అందుకు అతను నాకు ప్రభుత్వం పట్టా ఇచ్చిందని తెలిపాడన్నారు నీ దగ్గర ఉన్న ప్రభుత్వం భూమి తాలూకు ఏమేమి పత్రాలు ఉన్నాయో అవన్నీ తీసుకుని సోమవారం తహసిల్దారు కార్యాలయానికి రావాలని తెలిపానన్నారు నీ దగ్గర భూమికి సంబంధించిన ఏ పత్రాల కూడా లేవు అని తేలితే నీపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కేసు బుక్ చేస్తామని తెలిపానని అదేవిధంగా ఆ భూమి చుట్టూ ఉన్న రైతులందరిని కూడా ఎమ్మార్వో ఆఫీస్ దగ్గరికి రావాలని తెలియజేశామని ఆయన నేటి దినపత్రిక సూర్యకు వివరణ ఇచ్చారు.**

# లక్ష అన్నారు.. లక్ష్యం మరిచారు!



**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

జిల్లాను హార్టికల్చరల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం సంకల్పించింది. కానీ ఆమేరకు అడుగులు పడటం లేదు. ఆర్భాటం.. ఆరంభ శూరత్వం తప్ప లక్ష్య సాధన దిశగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడం లేదు. ఉద్యానపంటల సాగులో జిల్లాకు ప్రత్యేక స్థానముంది. చీని, నిమ్మ, అరటి, మామిడి, బొప్పాయి, పసుపు, కేపి ఉల్లి, టమాట, కూరగాయాలతో పాటు తమలపాలతో జిల్లాలో 25 రకాల ఉద్యాన వాణిజ్య పంటలు పండుతాయి. గత ఏడాది 64,288 వేల హెక్టార్లలో జిల్లాలో పంటలు సాగయ్యాయని, తద్వారా 16.92 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధించామని అధికారులు చెబుతున్నారు. గత ఏడాది 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉద్యాన సమగ్రాభివృద్ధి పథం, రాష్ట్రీయ కృషి వికాస యోజన పథకం కింద జిల్లా రైతాంగానికి రూ.18.63 కోట్ల వరకు చేయూతనిచ్చినట్లు స్పష్టం చేస్తున్నారు. 2025-26 సంవత్సరంలో జిల్లాలో లక్ష ఎకరాల్లో ఉద్యాన పంటలను సాగు చేయించాలని అధికారులు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. జిల్లాలో పండే అరటి, బొప్పాయి, మామిడి, చీని, నిమ్మ పంటలు పెద్ద ఎత్తున ఉత్తరాది రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంటాయి. అవేవిధంగా జిల్లాలో పండే కేపి ఉల్లి, తమలపాకు పంటలకు దేశ వ్యాప్తంగా మంచిడిమాండ్ ఉంది. పులివెందుల ప్రాంతానికి చెందిన అరటి అరబ్ గల్ఫ్ దేశాలకు సైతం పెద్దఎత్తున ఎగుమతి అవుతోంది. మంచి ఫలితాలు సాధిస్తున్నారు. అయితే కొన్ని సందర్భాల్లో సరైన ధర లేక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది. మార్కెట్ ధర పెరిగే వరకు పంటలను నిల్వ చేసుకునేందుకు జిల్లాలో సరైన గోడౌన్, కోల్డ్‌స్టోరేజీ సౌకర్యం కూడా అందుబాటులో లేదు. పులివెందులలో బనానా ప్రాసెసింగ్ యూనిట్, కోల్డ్‌స్టోరేజీ నిర్మించినా వాటి చుట్టూ వివాదాలే. వీటన్నింటిని పరిగణలోకి తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాలో ఉద్యాన పంటలను మరింత ప్రోత్సహించి వాటి అనుబంధంగానే పరిశ్రమలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలు, రైతు, మహిళా సహకార సంఘాలకు చేయితనిచ్చి వారి ద్వారా చిన్న తరహా ఆహార శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయించాలని సీఎం భావిస్తున్నారు. అందుకు తగ్గట్టే జిల్లా అధికారులు ప్రత్యేక ప్రణాళికను ప్రభుత్వానికి సమర్పించారు. అందులో పాలీహౌస్‌లలో పంటల పెంపకం, బిందు సేద్యానికి తోడ్పాటు, పంట కోత తర్వాత వాటిల్లే నష్టాలను నివారించడానికి, నాణ్యత మెరుగుపర్చడానికి తీసుకోవాల్సిన చర్యలు వంటివాటిని కూడా అందులో పొందుపరిచారు. ఫలితంగా ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు మంచి రోజులొచ్చాయని అందరూ భావించారు. మరింతగా ఆర్థికాభివృద్ధికి ప్రోత్సాహకాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలో అరటి, తీపి నారింజ, ఉల్లి, పసుపు క్లస్టర్ల ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. అదనంగా 15 వేల హెక్టార్లకు బిందు సేద్యం విస్తరణ, 250 హెక్టార్లలో పాలీహౌస్ల ద్వారా వ్యవసాయం, పండ్లు, కూరగాయల కోసం 5 ప్రాసెసింగ్ యూనిట్లు అవసరమని అధికారులు నిర్ణయించారు. 2025-26 సంవత్సరంలో 15 శాతం వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించారు. కానీ ఆ దిశగా అడుగులు పడటం లేదని తెలుస్తోంది. ఈ ఏడాది లక్ష హెక్టార్లలో ఉద్యాన పంటల సాగు లక్ష్యం.. ఘణంగా ఉన్నా ఆమేరకు ప్రయత్నాలు జరగడం లేదు. ఉద్యాన శాఖ ద్వారా అమలు చేస్తున్న రాయితీ, సబ్సీడీ, పథకాలను ఆశించిన స్థాయిలో రైతుల్లోకి తీసుకెళ్ళడంలో అధికారులు వెనుకబడ్డారు. ఫలితంగా కొంత మంది రైతులకే ఈ పథకాలు చేరుతున్నాయి. దీంతో చాలా మంది వాణిజ్యపంటల సాగుకు స్వప్తి చెబుతూ సాంప్రదాయ పంటలకే మొగ్గుచూపుతున్నారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందించి ఉద్యాన పంటలను ప్రొత్సహించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాల్సి ఉంది.

# నేను మీ సవాళ్లను స్వీకరిస్తా! మీరు స్వీకరిస్తారా?

### నేను మీ సవాళ్లను స్వీకరిస్తా! మీరు స్వీకరిస్తారా? బహిరంగ చర్చకు సిద్ధమా! ఓటు వేయని వారికి పార్టీ పదవులా! వీర చెన్నరాయుడు పై మండిపడ్డ చాపాటి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** చెరుకూరి భూ మాయ దోపిడీ అక్రమాలను ఆధారాలతోసహా మీడియా ముందుకు వచ్చి నిరూపించేందుకు నేను ఎప్పుడైనా నువ్వు అందుబాటులో ఉంటా! మీరు సిద్ధంగా ఉన్నారా? ఎక్కడ ఎప్పుడు అనేది మీరే నిర్ణయించి చెప్పండి అంటూ పోరుమామిళ్ల మండలం రంగ సముద్రం చెరువు నీటిసంఘం చైర్మన్ చెరుకూరి వీరచెంద్రాయుడు,తెలుగుదే శం పార్టీ జిల్లా కార్యదర్శి టి. సుబ్బారావుకు వైస్సార్సీపి జిల్లాకార్యదర్శి చాపాటిలక్ష్మీ నారాయణరెడ్డి సవాల్ విసిరారు. ఆదివారం పోరుమామిళ్ల పట్టణంలోని స్విమ్మిం గ్ పూల్ దగ్గర మీడియా సమావేశం నిర్వహించారు.గత మూడురోజుల క్రితం రంగసముద్రం చెరువు నీటిసంఘం చైర్మన్ చెరువుల ఆక్రమణలపై జిల్లాకలెక్టర్, ఆర్డీఓ, తెలుగుదేశం పార్టీ అధి ష్టానంకు పిర్యాదు చేస్తూ చాపాటి పై చాపాటి భూ దోపిడి అంటూ పలుఅవినీతి ఆరోపణలుచేస్తూ సవాళ్లు చేశారని, రెచ్చగొట్టే వ్యాఖ్యలను చూసిన చాపాటి మీడియా సమావేశంలో మాట్లాడుతూ తనపైచేసిన ఆరోపణలో ఏ ఒక్కటి నిజం లేదన్నారు. తనపై చేసిన ఆరోపణలునిరూపిస్తే బహిరంగంగా ముక్కునునేలకు రాస్తా అని,నిరూపించక పోతే మీరు నేలకు ముక్కు రాసి క్షమాపణలు అడుగుతారా అంటూచాపాటి మండిపడ్డారు. పత్రిక రూపంగా ఒకరిని విమర్శించేటప్పుడు విషయాన్ని తెలుసుకుని మాట్లాడాలి అన్నారు.నేను మొదటి నుండి బిజివేముల వీరారెడ్డి అభిమానిని, ఆయన శిష్యుడను, వారి కుటుంబం అంటే చాలా అభిమానము అన్నారు.తెలుగుదేశం పార్టికి పని చేసే కార్యకర్తలు చాలామంది ఉన్నారు. ఏరోజు ఓటు వేయని చెరుకూరివీర చెంద్రాయుడికు ఆయకట్టు చైర్మెన్ గా ఎలా ఎన్నికచేశారని ప్రశ్నిం చారు. పార్టీకి కష్ట పడే వారికి పదవులు ఇస్తే మంచిదని రితీష్ రెడ్డికి పరోక్షంగా సూచించారు. రంగసముద్రం గ్రామా పంచాయతి గతంలో తెలుగుదేశం పార్టికి కంచుకోటగా ఉండేదని తెలిపారు. ఇకనైనా జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టికి ఓట్లు వేసిన వారికి, పార్టి కోసం పనిచేసే కార్యకర్తలకు నాయకులకు సీట్లు ఇవ్వాలని సూచించారు. రంగసముద్రం గ్రామరెవెన్యూ పొలం సర్వేనెంబర్ 75 లో విస్తీర్ణం 3.22 ఎకరాలు డికేటి పట్టాభూమివారికీ ఎలాసంక్రమించింది.సర్వెనెంబర్ 62లో 0.80 సెంట్లు. సర్వేనెంబ ర్ 63 లో 3.50ఎకరాలుచాటకొండు నాగరాజు పేరుతో ఆన్ లైన్ నందు నమోదైంది.ఎన్ ఓసీ కాపీలు కలెక్టర్ ఆర్డర్ మేరకు రిలీజ్ కావడం, బద్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు రిజిష్టర్ చేయడం వాస్తవమా కాదా అన్నారు. సర్వే నెంబర్136-5 లోవిస్తీర్ణం 5-00ఎకరాలు సి.నాగరాజు తండ్రి సూరయ్య పేరుతో ఆన్ లైన్ వెబ్ ల్యాండ్, మ్యానువల్ అడంగల్,1బి నందు నమోదు అయి ఉన్నది.ఇది కూడా ఆర్మీ రిజర్వేషన్ కలిగిన పట్టా అనేది వాస్తవం కాదా! అందులో నీపాత్ర ఉందా లేదా అని ప్రశ్నించారు. వీటన్నింటినీ ఆధారాలతో నిరూపిస్తాను ఎప్పుడో చెప్పాలని కోరారు.

## చిన్న కుడాలలో బెల్ట్ షాపులపై దాడులు 10 బాటిల్ పట్టివేత



**లింగాల, మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలో పులివెందుల రూరల్ సీఐ, ఎన్.వి,రమణ ఆదేశాల మేరకు లింగాల హెడ్ కానిస్టేబుల్ రాజు, వారి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, కానిస్టేబుల్ కుమార్,నంద, వీరు చిన్న కుడాల గ్రామంలో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి చావా, సురేంద్ర నాథ్ రెడ్డి వద్ద పది బాటిళ్లు దొరికినట్టు అన్నారు. పులివెందల రూరల్ సీఐ ఎన్.వి,రమణ తెలిపారు. అలాగే ఆయన మాట్లాడుతూ లింగాల మండల వ్యాప్తంగా ప్రతి పల్లెలోనూ బెల్టు షాపులపై దాడులు నిర్వహిస్తామని అలాగే గంజాయి, కార్డ్స్, నక్క ముట్టి, మట్కా, ఇలాంటివి ఆడి పట్టుబడితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మద్యం బహిరంగ ప్రదేశాలలో స్కూల్ ల వద్ద గాని, టెంపుల్ వద్ద గాని,తాగి పట్టుబడ్డ వారిపై కూడా కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

# వరుణా..కరుణ చూపవా..

## అమ్మవారికి బోనాలు సమర్పన



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** వరుణ దేవుడా కరుణించు అంటూ అమ్మవారికి ప్రజలు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పులివెందుల మండలంలోని ఎర్రబల్లి పంచాయతీ లో ఉన్న మల్లికార్జున పులరం గ్రామంలో ప్రజలందరూ వానలు పడలేదని గ్రామంలో ఉన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు బోనాలు నైవేద్యాలు సమర్పించడం జరిగినది. రోహిణి కార్తెకి ముందు వెనుక రెండు రోజులు తొలకరి వర్షాలు పలకరించి అన్నదాతను మురిపించాయి. ముం దుగా మురిపించిన మేఘాలు ఇప్పుడు ముఖం చాటేశాయి. మృగశిర పోయి ఆరుద్ర కార్తె వచ్చినా వర్షపు నీటి బొట్టు కురువక పోవటంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. తొలకరిలో కురిసిన వర్షానికి కొంత మంది రైతులు పత్తి, నువ్వులు, మొక్కజొన్న, పచ్చజొన్న సాగు చేశారు. ఆశించిన మేరకు వర్షం కురువక పోవడంతో నాటిన విత్తనం కొంత మేరకే మొలకెత్తింది. దుక్కుల సాగు అంతంత మాత్రం గానే సాగింది. వర్షం లేక పోవటంతో రైతులు తడి లేని ఎండిన భూమిలోనే విత్తనాలను నాటుకున్నారు. వర్షం కురిసినప్పుడు విత్తనం మొలకెత్తక పోతదా.. అని అధికమొత్తంలో ఖర్చు చేసి విత్తనాలను ఆశతో విత్తుకున్నారు. పొడి నేలలో విత్తుకున్న విత్తనాలు నెల రోజుల నుంచి చినుకు కురువక పోవటంతో విత్త నం మొలకెత్త లేదు. అక్కడక్కడ మొలకెత్తిన చిన్న చిన్న మొక్కలను కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారని అమ్మవారికి బోనాలు సమర్పించి అమ్మవారు అనుగ్రహం పొందేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# మద్యం తాగి వాహనాలు నడితే కటకటాలే

**సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసులు చర్యలు - ప్రధాన కూడళ్లలో నిత్యం వాహనాల తనిఖీలు**
**మందుబాబుల గుర్తింపుకు ప్రత్యేక డ్రైవ్**



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** మద్య సేవించి వాహనాలను నడపటం ప్రమాదాలకు గురికావటం వంటి సంఘటనలు నిత్యం ఎక్కడో ఒక చోటు జరుగుతునే ఉన్నాయి. పోలీసులు ఎన్ని చర్యలు తీసుకున్నా.. నిత్యం వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న మార్పు మాత్రం అంతంతగానే కనిపిస్తుంది. దీనిని పూర్తిగా అరికట్టి ప్రమాదాల నుంచి విముక్తి కలిగించేందుకు పోలీసులు నిత్యం ప్రధాన కూడళ్లు, సెంటర్లలో వాహనదారులను తనిఖీ చేస్తూ గట్టి చర్యలు తీసుకుంటున్నారు. మద్యం తాగి పట్టుబడితే కేసులు పెట్టడం కటకటలోకి పంపడం చేస్తున్నారు.

**రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో**

మద్యం తాగి వాహనాలను నడిపే వారిని గుర్తించడానికి కడప ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు, ప్రతి రోజు ఉదయం,సాయంత్రము వేళల్లో నగరంలోని పధాన కూడళ్లలో నిరంతరం వాహనదారులను తనిఖీలు చేస్తూ ఉన్నారు. ఒక ప్రాంతంతో నిమిత్తం లేకుండా ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఆగి ఉన్న వాహనదారులకు సైతం బ్రీతింగ్ ఎనలైజర్ పరీక్షలను నిర్వహిస్తున్నారు, ఈ క్రమంలో మద్యం తాగి వాహనాన్ని నడుపుతూ ఎవరైనా పట్టుబడితే జరిమానాలతో పాటు కేసులను కూడా నమోదు చేస్తున్నారు.

**ప్రధాన కూడళ్లలో**

మద్యం మత్తులో వాహనాలను నడపడంతోపాటు ఇతరులకు ఇబ్బందులు కలిగించే వారిని గుర్తించేందుకు వీలుగా నిత్యం కడప నగరంలో ఎర్రముక్కపల్లె సర్కిల్, కోటిరెడ్డి సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, సెవెన్ రోడ్స్ సర్కిల్, కృష్ణ, అప్సర తదితర ప్రధాన కూడళ్లలో తనిఖీలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఇలా 2025 జనవరి నుంచి జులై 15వ తేదీ వరకు 314 కేసులు నమోదు చేశారు. వీరిలో ఆరుగురికి కోర్టు రిమాండ్ విధించి జైలుకు కూడా పంపారు.

**మైనర్లకు, యువకుల డ్రైవింగ్‌పై అవగాహన**

కడప నగరంలోని పలు విద్యాసంస్థలలో యువతకు డ్రైవింగ్‌పై అవగాహన కల్పిస్తున్నారు. దీంతోపాటు కళాశాలల్లో కరపత్రాలను పంపిణీ చేయడం కూడా నిర్వహిస్తున్నారు. దీంతోపాటు నగరంలోని ప్రధాన కూడళ్లలో స్వచ్ఛంద సంస్థలచే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించి అవగాహన కల్పిస్తున్నారు, ఆటోలకు డ్రైవింగ్ అవగాహన స్టిక్కర్లను అతికించి ప్రచారం చేస్తున్నారు, మైనర్లు డ్రైవింగ్‌ను నిర్వహిస్తే కలిగే నష్టాలు,ప్రమాదాలపై వారికి అవగాహన కల్పిస్తున్నారు. దీంతోపాటు, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేని పక్షంలో ఏదైనా ప్రమాదం సంభవిస్తే ప్రాణానికి ముప్పు వాటిల్లుతుందని అవగాహన కార్యక్రమాలు చేస్తున్నారు, వాహనాల తనిఖీల్లో ఎక్కువగా మైనర్లే డ్రైవింగ్ చేస్తూ పట్టుబడుతున్నారు. అలాంటి వారి తల్లిదండ్రులను పిలిపించి వారికి వార్నింగ్ పిల్లలకు కౌన్సిలింగ్‌ను ఇస్తున్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇచ్చి వారి భవిష్యత్తును చేతులారా అంధకారంలోకి నెట్ట వద్దని సూచిస్తున్నారు.

**విస్తృతంగా తనిఖీలు**



మద్యం సేవించి వాహనాలను నడిపే వారిని అరికట్టేందుకు నిత్యం విస్తృతంగా తనిఖీలను నిర్వహిస్తున్నారు. కడప నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాము. వేళలతో నిమిత్తం లేకుండా నిరంతరము తనిఖీలు కొనసాగిస్తున్నాము. దీంతోపాటు ఆటో వాళ్లకు, ద్విచక్ర వాహనారులకు, ప్రతిరోజు అన్ని సర్కిలలో బ్రీత్ ఎనలైజర్ పరీక్షలను నిర్వహిస్తూ ఉన్నాము. ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే చర్యలు కఠినంగా ఉండటంతోపాటు జరిమానా, జైలు శిక్ష తప్పదు. **- డీకే జావిద్, ట్రాఫిక్ సర్కిల్ ఇనిస్పెక్టర్, కడప.**

# లటూరు గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు

**మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బొరెడ్డి రమణారెడ్డి, టిడిపి నాయకులు పొలిమేర రవీంద్రారెడ్డిలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించిన బోరెడ్డి రమణారెడ్డి, పొలిమేర రవీందర్ రెడ్డి. ఇంటింటి పర్యటనలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, వెంటనే సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, నేలటూరు బూత్ ఇంచార్జ్ మంచినీళ్ళ బ్రహ్మయ్య,,టిడిపి యువ నాయకులు కదిరి సంజీవ రాయుడు,యాదవ్ కోడిదల దస్తగిరి, రేషన్ డీలర్ శ్రీనివాసులు, ప్రసాద్ యాదవ్ గంగయ్య తదితర టిడిపి కార్యకర్తలుపాల్గొన్నారు.

# మాజీ మంత్రి రోజాపై టీడీపీ ఎమ్మెల్యే భాను ప్రకాష్ వ్యాఖ్యలు బాధాకరం

**ఏబిఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి**
**రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతలరెడ్డి**
**రాష్ట్ర కార్యదర్శి మురుకుటి రామ భూపాల్ రెడ్డి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి రోజా పై నగిరి టీడీపీ ఎమ్మెల్యే భాను ప్రకాష్ చేసిన వ్యాఖ్యలు బాధాకరమని అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతలరెడ్డి, వాస్త కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి లు ఖండించారు. మాజీ మంత్రి రోజా పై నగిరి ఎమ్మెల్యే భానుప్రకాష్ చేసిన వ్యాఖ్యలను అఖిల భారత రెడ్డి సంఘం ఖండిస్తున్నాది. మహిళలను రాజకీయంగా అనుగదొక్కాలని కుట్ర ప్రజాస్వామ్యంలో మంచిది కాదు. మహిళలు రాజకీయంగా రావాలంటే ఎన్నో అవరోధాలు. అడ్డంకులు దాటుకుని నిలబడాలి. ఇందుకోసం కృషి, పట్టుదల ఉండాలి. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామని మహిళా నాయకురాలు రోజాపై వ్యక్తిగత దూషణలు, విమర్శలు ప్రజాస్వామ్యం కాదు. ప్రభుత్వంలోదౌర్జన్యాలు, కిరాతకాలు, అఘాయిత్యాలతో మహిళలను సభ్య సమాజం తలదించుకునేలా అవమానించడం దౌర్భాగ్యం. నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పై చట్టపరమై న చర్యలు తీసుకోవాలి అంటూ డిమాండ్ చేశారు.

## చిలంకూరులో సోలార్ ప్లాంట్ ఏర్పాటుపై స్థల గుర్తింపు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చిలంకూరు గ్రామంలో నూతనంగా సోలార్ ప్లాంట్‌ను ప్రభుత్వం చెపట్టనుంది. దీన్నీ కోసం స్థలమును గుర్తింపు చేపట్టారు. అందులో భాగంగానే జమ్మలమడుగు ఆర్డిఓ సాయిశ్రీ, సారథ్యంలో ఎర్రగుంట్ల తాహసిల్దార్ శోభన్ బాబు తో కలిసి గుర్తింపు స్థల గుర్తింపు చేపట్టారు. ఈ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 79 లో సుమారు 25 ఎకరాల స్థలమును గుర్తించారు. ఆ స్థలము ను జమ్మలమడుగు ఆర్డిఓ సాయి శ్రీ పరిశీలించారు, పూర్తి నివేదికను గుర్తింపు చేసిన స్థలం రికార్డులను పరిశీలించి జిల్లా కలెక్టర్ కు నివేదిక అందిస్తామని తాహసిల్దారు శోభన్ బాబు ఈ సందర్భంగా తెలియజేశారు.

# తోటి స్నేహితునికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చిలంకూరు గ్రామంలో పూర్వ విద్యార్థి తలారి చలమయ్యకు తన తోటి స్నేహితులందరూ కలిసి రూ. 40 వేలు అందజేశారు. ఇటీవల పది రోజుల కిందట తలారి చలమయ్య ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగే ఇంట్లో సామాన్లు దగ్ధమైన విషయం తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న చిలంకూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1998- 99 బ్యాచ్ కు సంబంధించిన పూర్వ విద్యార్థులందరూ తన తోటి స్నేహితుడైన తలారి చలమయ్యకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రప్ప, గురుశేఖర్ , ప్రవీణ్, లక్ష్మీప్రసన్న, అనిల్ సుదర్శన్‌లు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలోనే ప్రజల సంక్షేమం సాధ్యపడుతుందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం తన నివాసం వద్దకు వచ్చిన ప్రజలను పలువురిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకుంటూ కొన్నింటి సమస్యలను సత్వరమే ఫోన్ ద్వారా పరిష్కార మార్గాన్ని చూపుతూ మరి కొన్నింటిని సంబంధిత అధికారులకు సిఫారసు చేసి పరిష్కార మార్గాన్ని చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్క రూ సంతోషంగా ఉన్నారన్నారు. ప్రతి ఇల్లూ సంతోషంగా ఉండాలని సీఎం చంద్రబాబునా యుడు నిరంతరం కృషి చేస్తున్నారని, సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబానికి సంక్షేమం లభిస్తుందని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, రైతు భరోసా, డీఎస్సీ అమలు చేశారన్నారు. దాంతోపాటు వచ్చే నెలలో ప్రతి మహిళ ఆర్టీసీ బస్సులో ఉచి తంగా ప్రయాణించే అవకాశం కల్పించనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జ మైసూరా రెడ్డి తాళ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి జ్ఞానేశ్వర్ నాయుడు టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు ప్రసాద్ ,చంద్రిక, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కూరగాయలమార్కెట్‌ను ప్రజలు వినియోగించుకోండి ..!

### బద్వేల్ మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పాత కూరగాయల మార్కెట్ ముందు భాగములో ప్రధాన రహదారి వెంబడివ్యాపారాలు నిర్వహిస్తున్న రైతులకూరగాయల మార్కెట్ వల్ల ట్రాఫిక్ అంతరాయం దృష్ట్యా ప్రజాప్రతినిధుల సూచనలు మేరకు రెవిన్యూ ,మునిసిపల్ మరియు పోలీస్ శాఖల అధికారుల నిర్ణయం మేరకు అక్కడ జరుగు వ్యాపార కార్యకలాపాలు మైదుకూరు రోడ్డులోని హె మున్సిపాలిటీ నిర్వహిస్తున్న హెచ్ పి పెట్రోల్ బంక్ పక్కనున్నపాత పశువుల సంత మార్కెట్ లోనికి మార్చుటకు నిర్ణయం తీసుకోబడినదిఅని ఆయన తెలిపారు. ఈ విషయన్ని దృష్టిలో ఉంచుకొని కూరగాయలవ్యాపారులు ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా ఏర్పాటు కూరగాయలు కొనే వినియోగదారులు మైదుకూరు రోడ్డు నందు గల పాత సంత మార్కెట్ నందు కూరగాయలు కొనుగోలు చేసుకోవచ్చున్నారు. కూరగాయల వ్యాపారస్తులుట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా లోడింగ్ అన్ లోడింగ్ కార్యకలాపాలు మరియు వ్యాపార కార్యకలాపాలు నిర్వహించి ప్రజలు, వ్యాపారులు మరియు వినియోగదారులు పట్టణాభివృద్ధికి సహకరించవలెనని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## సొసైటీ ఛైర్మన్ సన్మానించిన తెలుగుదేశం నాయకులు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం త్వరలో సోమిరెడ్డిపల్లి సహకార పరపతి సంఘం ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న యల్లటూరు సాంబశివారెడ్డినీ టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డితో కలిసి ఘనంగా సన్మానించిన టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజ శివ యాదవ్,లగసాని గంగరాజు, నరసింహారెడ్డి, నాగయ్య, మస్తాన్, గుజ్జు రామాంజనేయులు, పుటాల శివ యాదవ్,పెరుగు నాగేంద్ర, నాగిపోగు మధు ,నాగిపోగు దాసు,చంద్ర ఓబులనాయుడు, బుజ్జి,తదితరులు పాల్గొనడం జరిగింది.

# నెర్రవాడలో సూపరిపాలన కార్యక్రమం



**చాపాడు, మేజర్‌న్యూస్ :** సుపరిపాలన తొలిఅడుగులో భాగంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సూచనల మేరకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ఆదివారం చాపాడు మండలంలోని నెర్రవాడ గ్రామం పరిధిలో 2వ రోజు ఇంటింటికి తిరిగి సూపర్స సిక్స్ పథకాలు వాటి అమలు గురించి వివరించడం జరిగింది. ఇందులో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎం. సుదర్శన్ మాజీ బీసీ మండల అధ్య క్షుడు బి.నాగరాజు, పిట్టి.లక్ష్మినారాయణ .హరి. శివయాదవ్ నాయకులు పాల్గొన్నారు.

# దేవర సీమయ్య కుటుంబ సభ్యులకు మంచూరు పరామర్శ



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం వేమలూరు గ్రామానికి చెందిన దేవర సీమయ్య 80సం. శనివారం హార్ట్ ఎటాక్ వచ్చి కడపలోని హాస్పిటల్ కు వెళ్లి చికిత్స తీసుకుంటుండగా మరణించారు సమాచారం తెలుసుకున్న కడప డిసిసిబి ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆదివారం సీమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని పార్టీ పరంగా అండగా ఉంటామని వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, గంగిరెడ్డి, కృష్ణారెడ్డి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేను ఇబ్బంది పెట్టకూడదనే ఆనాడు అబద్ధం ఆడాను

### మునిసిపల్ ఛైర్మెన్ మాచనూరు చంద్ర



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మునిసిపల్ వైస్ ఛైర్మన్ షరీఫ్ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి నేను డబ్బులు ఇవ్వలేదు అనే పాత వీడియోను చూపిస్తూ నామీద అవహేళనగా మాట్లాడడంతో దాని విషయం పైన మాట్లాడటానికి ఆదివారం తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాచూనూరు చంద్ర మాట్లాడుతూ ఆరోజు డిఎల్ రవీంద్రారెడ్డి మాచునూరు చంద్ర మున్సిపాలిటీలో డబ్బులు ఖర్చు పెట్టుకున్నాడు. మాజీ ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ ను, మునిసిపల్ ఏఈ ని తనకు అనుకూలమైన వాళ్లను తెచ్చుకొని చంద్రకు ఒక రూపాయి కూడా రాకుండా చేయడం జరుగుతుందని ఉద్దేశంతో అయ్యో పాపం చంద్ర అని అనడం జరిగిందని. దానికి మాజీ ఎమ్మెల్యే కు జగన్ దగ్గర మాట పోతుందనే ఉద్దేశంతో నన్ను ఆరోజు డబ్బులు ఇవ్వలేదని అబద్ధం ఆడించారే తప్ప నిజంగా నేను మాజీ ఎమ్మెల్యే కు డబ్బులు ఇచ్చింది వాస్తవమేనని అన్నారు. మున్సిపల్ ఎలక్షన్ అయిపోయిన తర్వాత కూడా నేను మాజీ ఎమ్మెల్యేకు కోటి రూపాయలు ఇవ్వడం జరిగిందని అన్నారు. నాకు మైదుకూరు కౌన్సిల్లర్లకు ఎలాంటి గొడవ లేదని. నేను మైదుకూరు కౌన్సిలర్లు అన్నదమ్ముల్లాగా కలిసిమెలిసి ఉండే వాళ్ళమని మాచనూరు చంద్ర అన్నారు. మొట్టమొదట కులాల మధ్య చిచ్చు పెట్టాలనే ఉద్దేశంతో రఘురామిరెడ్డి కౌన్సిలర్ ద్వారా ప్రెస్ మీట్ పెట్టించారని. కానీ ఇప్పుడు మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆవేదన వ్యక్త పరిచారు. నేను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి విధేయుడునని రఘురాంరెడ్డికి మాత్రమే వ్యతిరేకినని అన్నారు.

# కెమికల్ ఇంజనీరింగ్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పి.హెచ్.డి) పొందిన డాక్టర్ వి.పి.న్ కుమార్ శర్మ

### తన విద్యా విజయాన్ని తల్లిదండ్రులకు అంకితం చేసిన డాక్టర్ శర్మ.



**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండల పరిధిలోని స్థానిక తుమ్మలపల్లి ఉన్నటువంటి యుసిఐఎల్ (యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమి టెడ్) కర్మాగారంలో మిల్లు అదనపు సూపరింటెండెంట్ విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కుమార్ శర్మకు కెమికల్ ఇంజనీరింగ్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పి. హెచ్.డి) డిగ్రీనీ తిరుపతి ఐఐటీలో ఆదివారం ఉదయం కాగ్నిజెంట్ సహ వ్యవ స్థాపకుడు క్రియా విశ్వవిద్యాలయ ఛాన్సలర్ లక్ష్మీ నారాయణ, ఐఐటీ తిరుపతి గవర్నర్ల బోర్డు ఛైర్మన్ జె ఎస్ డబ్ల్యూ గ్రూప్ ఛైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్ జిందాల్,ఐఐటీ డైరెక్టర్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ కలిదిండి ఎన్.సత్యానా రాయణ వంటి ప్రముఖుల మధ్యఈ అవార్డును అందుకోవడం జరిగింది. అయితే తమిళనాడులోని ఎస్.ఆర్.ఎమ్ విశ్వవిద్యాలయం నుండి బంగారు పతక విజేత అయిన డాక్టర్ శర్మ గతంలో తన విద్యా, వృత్తిపరమైన నైపుణ్యా నికి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉపముఖ్యమంత్రి, కేంద్ర పర్యావరణ, అటవీ చట్టం, న్యాయ శాఖ మాజీ మంత్రులు సహా అనేక మంది ప్రముఖులచే గుర్తింపు పొందారు. 15 సంవత్సరాలకు పైగా అనుభవంతో డాక్టర్ శర్మ అణు శక్తి శాఖ పరిధిలోని యురేనియం ధాతువు ప్రాసెసింగ్ టెక్నాలజీల రంగంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం డాక్టర్ శర్మ మాట్లాడుతూ తాను చేసిన డాక్టోరల్ పరి శోధన నేటి వాతావరణ స్పృహ ఉన్న ప్రపంచంలో కీలకమైన ప్రాముఖ్యత కలిగిన పారిశ్రామిక కార్యకలాపాలలో కార్బన్ ఉద్గార నియంత్రణ రంగానికి గణనీయమైన కృషి చేసిందనీ, ఐఐటీ తిరుపతి భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ప్రాము ఖ్యత కలిగిన స్వయం ప్రతిపత్తి సమస్తన్నారు. అయితే ఈ విద్యా విజయాన్ని డాక్టర్ శర్మ భగవాన్ తిరుపతి మరియు అతని తల్లిదండ్రులు అయిన టువంటి రాజేంద్ర కుమార్ శర్మ దంప తులకు అంకితం చేస్తూ హేమలత శర్మ మరియు తన ఇద్దరు సోదరీమణులకు కూడా తన పరిశోధన ప్రయాణంలో యూసీ ఐఎల్, ఐఐటీ తిరుపతి అందిం చిన అచంచల మద్దతుకు ఆయన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో టి.సునీల్ కుమార్,కథ అంకి రెడ్డి, కె.ఎస్. ఎం. ఎస్ రాఘవరావు,గుమ్మా శశిధర్, గుమ్మా, ఎం.నబిల్,అ నిల్ వీర్, నరేం ద్ర సింగ్,నీలేష్ చౌదరి,నల్లమిల్లి త్రివిక్రమ్,గౌరిప్రసన్న రాయ్, ఎం.ఎం శిహా బుధీన్, వివేక్ గుప్తా,మంజయ్ కుమార్,రాహుల్ సిన్హా, అమరేంద్ర కుమార్ గుప్తా, సత్యం శ్రీ, ఎం.సెల్వ కుమార్ వంటి అనేక మంది ప్రముఖులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంబకపల్లె గ్రామాలలో వర్షం కోసం ప్రత్యేక పూజలు



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని అంబకపల్లె గ్రామంలో వర్షాలు రాక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అందుకు ఆదివారం అంబకపల్లె గ్రామంలో వర్షాలు బాగా కురవాలని పూజలు నిర్వహించారు. ఆ గ్రామంలో ఉదయం 6:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు ఉపవాస ఉపవాస దీక్షలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ గ్రామంలో ప్రతి ఇంటికి గ్రామ దేవత గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. అలాగే ఆ గ్రామ నడి బొడ్డున ఉన్న బొడ్రాతి గంగమ్మ తల్లికి 101 బిందెలతో అభిషేకం నిర్వహించారు. అలాగే భజనలు ఆ గ్రామప్రజలను అలరింపజేశాయి. ఇలా చేయడం వల్ల వర్షాలు బాగా కురుస్తాయని ఆ గ్రామస్తుల నమ్మకం సాయంత్రం 6:00 గంటలకు ఉపవాస దీక్షలు విరమించుకున్నారు.

# అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పార్నపల్లి రోడ్డు నందు కొలువై ఉన్న అంకాలమ్మ తల్లి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం అమ్మవారికి పంచా మృతాభిషేకం సహస్రనామార్చన కుంకుమార్చన అష్టోత్తర శతనామావళి తదితర పూజా కార్యక్రమాలు అనంతరం అమ్మవారు పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎండోమెంట్ సిబ్బంది మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ఈ అంకాలమ్మ ఆలయానికి భక్తులు వచ్చి అంబుల నైవేద్యం జంతుబలి తదితర పూజా కార్యక్రమాలను మొక్కులు చెల్లించే విధంగా ఘనంగా పూజలు నిర్వహిస్తారని, అందులో భాగంగా ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరుగుతుందన్నారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద ఓజేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఎండోమెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృత్యుంజయకుంటలో సుపరిపాలనలో తొలిఅడుగు

**11వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీనివాసులు**



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న కడప నగరంలో 11వ డివిజన్ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ శ్రీనివాసు రాజు, టిడిపి నాయకులు గోవిందు గారి వేణుగోపాల్, విశ్వనాథ్, ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారంలో పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసు కొన్నారు, వారి సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ప్రవీణ్, బాబు, తదితర టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సేవలో విద్యుత్ ట్రాన్స్‌కో అధికారులు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్:** భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞానం రాసిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని ఆదివారం జిల్లా టెక్నికల్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా సీఈ కృష్ణ కుమార్, ఎస్ ఈ ప్రాజెక్ట్స్ శ్రీరామ చంద్ర మూర్తి దర్శించుకున్నారు వీరికి మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదం లు అందజేశారు. వీరి వెంట ఇంజనీర్లు ఈ ఈ, డి ఈ ఈ, ఏడి కులాయప్ప, ఏ ఈలు, బ్రహ్మంగారిమఠం టౌన్ లైన్మెన్ రమేష్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## 'ఆర్.సి.కృష్ణస్వామి రాజు బాలసాహిత్యం' పై సదస్సు

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్:** యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా 145వ సదస్సును 27 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి పేర్కొన్నారు. ఈ 145వ సదస్సులో 'ఆర్.సి.కృష్ణస్వామి రాజు బాలసాహిత్యం' అనే అంశంపై విశ్రాంత తెలుగు అధ్యాపకులు డా..నెమిలేటి కిట్టన్న (తిరుపతి) ప్రసంగిస్తారనీ అన్నారు. సాహితీ ప్రియులు, అభిమానులు హాజరు కావాలని ఆమె కోరారు.

# నేడు పీ 4 వార్డ్ సభలను వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి..




**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోనేడు పీ 4 వార్డ్ సభలను వార్డు ప్రజలు సద్విని యోగం చేసుకోవాలి అనిమున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో పేదరిక నిర్మూలన లేకుండా చేయాలని ధృవ సంకల్పంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పి ఫ 4 వార్డ్ సభలను సద్వినియోగం చేసుకొవలన్నారు. ఈ గ్రామ సభలు 21వ తేదీఉదయం 11:00 గం.లకు అబ్బురాత వీధి సచివాలయం నందు అదేవిధంగాసాయంత్రం 3:30 గంటలకు దూదేకులవీధి సచివాలయాల పరిధిలో పీ 4 పైన వార్డ్ సభలు జరుగునుఅని ఆయన తెలిపారు.పీ-4 ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశ్యం అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం సంపద అధికంగా ఉన్న కుటుంబాలు అట్టడుగున ఉన్న పేదరికం అనుభవిస్తున్న కుటుంబాల కొరకు సపోర్టుగా నిలబడటమే ఈ కార్యక్రమ ఉద్దేశంఅన్నారు. పి 4 గ్రామసభలో ఎంపికైన వారు మరియు ఎవరైనా అర్హులై ఉంటే వారు రేపు జరిగే వార్డు సభకు హాజరు కావాలని విజ్ఞప్తి చేయడమైనది. మున్సిపల్ అధికారులు ప్రచురించిన లిస్ట్ లో పేర్లు లేకున్న పి 4అర్హులు గా ఎవరైనా ఉంటే నమోదు చేసుకొనుటకు సచివాలయం సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకో వచ్చును ఆయన తెలి పారు. వార్డులోని ప్రతి కుటుంబ సభ్యులు పాల్గొని రాష్ట్ర ప్రభు త్వం ప్రవేశ ెపెడుతున్న సంక్షే మపథకాలు లబ్ధి పొందాల న్నారు. ఈ కార్యక్ర మానికి అందరూ ప్రజా ప్రతిని ధులు, ఉద్యోగులు మరియు విధ్యా సంస్థల అధిపతులు ,మీడియా మిత్రులు,వ్యాపారులు, స్వచ్ఛంధ సంస్థలు, మేధావులు మరియు ప్రజలు హాజరయి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసింది గా విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

## జర్నలిజం లలిత కళల కోర్సుల్లో ప్రవేశాలు

**వై. వి. యు సంచాలకులు డాక్టర్ టి లక్ష్మీప్రసాద్.**



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్:** యోగివేమన విశ్వవిద్యాలయంలో పోస్టు గ్రాడ్యుయేషన్ డిప్లమో కోర్సులలో ప్రవేశానికి ఈ నెల 21 నుంచి 31 తేదీ వరకు నేరుగా ప్రవేశాల కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రవేశాల సంచాలకులు డా.టి. లక్ష్మీప్రసాద్ తెలిపారు. జర్మలిజం శాఖ ఆధ్వర్వంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా ఇన్ పబ్లిక్ రిలేషన్ (పీజీడిపీఆర్) మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమా ఇన్ తెలుగు జర్నలిజం (పీజీడీటీజే), ఫైన్ ఆర్ట్స్ శాఖ ఆధ్వర్యంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమా ఇన్ థియేటర్ ఆర్ట్స్ కోర్సులకు ప్రవేశాల కౌన్సిలింగ్ జరగనుందన్నారు. పీజీ డిప్లొమా కోర్సులలో ప్రవేశానికి ఏదేని డిగ్రీ ఉత్తర్ణీత సాధించినవారు అర్హులన్నారు. కౌన్సిలింగ్‌కు అభ్యర్థులు అన్ని రకాల అర్హత పత్రాలతో నేరుగా విశ్వవిద్యాలయంలో హాజరు కావాలని సూచించారు.. వివరాలకు యోగి వేమన విశ్వవిద్యాలయం వెబ్సైట్ ను సందర్శించాలని సూచించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- గుడిపాడులో ఉచిత వైద్య శిబిరం వైద్య శిబిరం**



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో డాక్టర్ పల్లపోతుల రామ మోహన్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన హారిక హాస్పిటల్, జ్యోతి హాస్పిటల్ కు చెందిన వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించారు. గుడిపాడు గ్రామంలో కొత్త రామాలయం నందు ఆర్ఎంపీ డాక్టర్ రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రొద్దుటూరు పట్టణంలోని హారిక హాస్పిటల్, జ్యోతి హాస్పిటల్ లకు చెందిన, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ నాగయ్య, డాక్టర్ జ్యోతి, డాక్టర్ రమేష్ లు హాజరై వచ్చిన వారికి వివిధ రకాల జబ్బులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామాలలో మీ ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చేతులు పరిశుభ్రంగా కడుక్కొని భోజనం చేయాలని తెలిపారు, ఈ వైద్య శిబిరానికి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 150 మంది ప్రజలు పాల్గొని డాక్టర్లతో చికిత్సలు చేయించుకున్నారు. వచ్చిన వారికి చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

# ఎస్టీయు ఆధ్వర్యంలో బదిలీ టీచర్లకు సన్మానం




**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడుమండలంలోని వివిధ పాఠశాలల యందు పనిచేస్తూ,బదిలీపై ఇతర మండలాలకు వెళ్లిన ఉపాధ్యాయులను ఎస్టీయు కలసపాడు మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సంధర్భంగా ఆదివారం మండలకేంద్రంలోని కలసపాడు ప్రాథమిక పాఠశాల యందు మండలశాఖ అధ్యక్షుడు సి.వెంకటరెడ్డి అధ్యక్షతన, మండలశాఖ ప్రధాన కార్యదర్శి బి.ఎస్వీ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎస్టీయు రాష్ట్ర నాయకులు పి.రమణారెడ్డి, యు.సుబ్రమణ్యం మరియు జిల్లా మహిళాకమిటీ కన్వీనర్ పి.జె.పి.కవిత మాట్లాడుతూ,జిల్లాలోనే మారుమూల మండలమైనప్పటికీ గ్రామాలలో బాధ్యతా యుతంగా పనిచేసి, విద్యాభివృద్ధికి బదిలీకాబడిన ఉపాధ్యా యులు చేసిన కృషి అభినందనీయమన్నారు. పనిచేసిన పాఠశాలల యందు విద్యార్థులతో, సహోపాధ్యాయులతో,తల్లిదండ్రులతో,గ్రామస్థులతో ఈ టీచర్లు మెలిగిన తీరు ఆదర్శనీయమన్నారు. రకరకాల యాప్ ల భారంతో,బోధనేతర కార్యక్రమాలతో బోధనా అంశాలపై పూర్తి దృష్టిసారించలేక ఉపాధ్యాయులు సతమతమవుతున్నారనీ, ఆర్థిక పరమైన అంశాలైన పెండింగు డిఎలు, మధ్యంతర భృతి,అన్నెండవ పీఆర్సీ,పదకొండో పీఆర్సీ బకాయిల చెల్లింపు తదితరముల విషయంలో ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధ్యారుల విషయంలో ప్రభుత్వ తీరు దారుణంగా ఉందన్నారు. ఆనవాయితీగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రకటించాల్సిన డి.ఎ ల విషయంలో,ఐదేళ్లకొకసారి అమలు చేయాల్సిన పీఆర్సీ విషయం లోనూ ప్రభుత్వ మొండివైఖరి సరికాదన్నారు .ప్రభుత్వాలేవైనా ,పాలకు లెవరైనా ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేయడమే వారి నైజమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి పఆర్సీ కమిటీ ఏర్పాటు చేసి,30 శాతం ఐఆర్ ప్రకటీంచాలన్నారు.లేని పక్షంలో ఉపాధ్యాయసంఘాల ఉద్యమ పంథా ఎలా ఉంటుందో చవిచూడక తప్పదన్నారు.ఎస్టీయు మహిళా కమిటీ కన్వీనర్లు బేబీ సరోజ,సలోమీ సత్యవతి మాట్లాడుతూ మహిళలు ఉద్యమాలకు సంసిద్ధం కావలసిన తరుణం ఆసన్నమైందన్నారు. మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించడంతో పాటు,కఠినమైన శిక్షలు అమలు చేయాలన్నారు.వెంటనే 2003 డిఎస్సి వారికి పాతపెన్షన్ అమలు చేయడంతో పాటు, సిపియస్, జిపియస్ ను రద్దు చేయకపోతే భారీ ఉద్యమం చేపట్టక తప్పద న్నారు. కెజిబివి సీఆర్టీలకు ఎంటీఎస్ అమలు చేసి,ఉద్యోగ భద్రత కల్పించా లన్నారు. కెజిబివిలలో చదువుతున్న విద్యార్థినుల అభివృద్ధికి అహర్నిషలు కష్టపడుతున్నా, శ్రమకు తగిన ఫలితం లేదన్నారు. తదనంతరం ప్రధానోపాధ్యాయురాలు పి.జె.పి.కవిత, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, బాలచెన్నయ్య, వీరనారాయణరెడ్డి, రామసుబ్బారెడ్డి, అనురాధ, పుష్పలత, ప్రసన్నకుమారి,పీర్ భాష, నాగరాజు, శ్రీనివాసులు, మస్తాన్, ఖాసింవలి మరియు ఆదర్శ ప్రాథమిక పాఠ శాలల ప్రధానోపాధ్యాయులుగా నియమితులైన భాస్కర్ రెడ్డి, రవిక్రీస్తుధారి, మస్తాన్ వలి తదితరులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు శేఖర్ బాబు,సత్యనారాయణ, రాజ గోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, సత్యం, శివారెడ్డి,అబ్దుల్ ఉసేన్,సీనియర్ నాయకులు బాలరాజు, వాకాచం ద్రశేఖర్,సుబ్బారెడ్డి,మరియు మండల కార్యవర్గసభ్యులు రవీంద్ర బాబు ,జయరామి రెడ్డి, రమణారెడ్డి, బాలరాజు నాయక్, నాగిరెడ్డి ,వీరారెడ్డి, గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహాసభలకు ముస్తాబైన బద్వేలు

**25వ కడప జిల్లా మహాసభలు జయప్రదం చేయండి – బద్వేలు మండల కార్యదర్శి ఇమ్మానుయేలు..**

**బద్వేల్ మేజర్‌న్యూస్:** జిల్లా మహాసభలకు ముస్తాబైన బద్వేలు 25వ కడప జిల్లా మహాసభలు జయప్రదంచేయాలని బద్వేలు మండల కార్యదర్శి ఇమ్మానుయేలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు వలసలు ఆత్మహత్యల శాశ్వత విముక్తి కోసం నిధులు నికరజలాల సాధన కోసం కడప జిల్లా సమగ్ర అభివృద్ధి సామాజిక న్యాయమే లక్ష్యంగా 16 సంవత్సరాల తర్వాత భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కడప జిల్లా 25వ మహాసభలు ఈనెల 22 23 24 తేదీలలో బద్వేలులో జరగబోతున్నాయని మండల కార్యదర్శి నాగదాసరి ఇమ్మానియేల్ తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారత గడ్డపై అవతరించి 100 సంవత్సరాల పూర్తి చేసుకున్నదని ఆవిర్భావం నుండే దేశ స్వాతంత్రం కోసం భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం సమరశీల పోరాటాల నిర్వహించిందని ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటు కోసం బ్యాంకుల జాతీయకరణ భూ సంస్కరణ చట్టం ఉపాధి హామీ సమాచార హక్కు ఆహార భద్రత చట్టం తీసుకురావడంలో క్రియాశీల పాత్ర పోషించిందని దేశ సమైక్యత సమగ్రత సమానత్వం కోసం పోరాడుతున్నదని వారన్నారు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుంటున్న చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల హామీ అయిన సూపర్ సిక్స్ అమలుకు నోచుకోలేదని రాష్ట్రంలో మైండ్ వైన్ ల్యాండ్ శాండ్ మాఫియా పాలక పార్టీలు ఏవైనా తమ చర్యలు యధావిధిగా కొనసాగిస్తున్నాయని ప్రాజెక్టుల పూర్తి పరిశ్రమల ఏర్పాటు పై దృష్టి సారించడం లేదని వారన్నారు నిత్యం కరువుతో అల్లాడుతున్న సీమ గొంతు తడిపేందుకు పెండింగ్లో ఉన్న గాలేరు నగరి హంద్రీనీవా తెలుగు గంగ రాజోలి వెలిగొండ జిల్లాలోని గండికోట వామికొండ సర్వరాయర్ పైడిపాలెం చిత్రావతి మైలవరం బ్రహ్మ సాగర్ ప్రాజెక్టులు పూర్తి చేసి పంట కాలువల నిర్మాణం చేపట్టి నిర్వాసితులకు నష్ట పరిహారం పునరావస చర్యలు పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించేందుకు నిధులు నికరజలాలు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని వారన్నారు జిల్లాలో విస్తారంగా లభ్యమయ్యే ఖనిజనిక్షేపాల ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే 100 సంవత్సరాలకు సరిపడు ముడి సరుకు అందుబాటులో ఉన్నదని నివేదికలు స్పష్టం చేస్తున్నాయన్నారు ప్రత్యక్షంగా 25 వేల మందికి పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే కడప ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన



పాలక ప్రభుత్వాల ఎన్నికల హామీలుగా మిగిలాయి తప్ప ఆచరణలో నిర్మాణం జరగడం లేదన్నారు జిల్లాలో చెప్పుకోదగ్గ పరిశ్రమలు ఏర్పాటు చేయకపోగా గతంలో బాగా నడిచిన చెన్నూరు చక్ర ఫ్యాక్టరీ ప్రొద్దుటూరు పాలకేంద్రం పేపర్ మిల్ దాన ఫ్యాక్టరీ సహకార రంగాలను ప్రభుత్వాల ఉద్దేశపూర్వకంగానే మూత వేయించారన్నారు నూతన సరళీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రైవేట్ రంగంలో స్పిన్నింగ్ మిల్లులు అనేక మూతపడ్డాయి అన్నారు సహజ వనరులు నీళ్లు కరెంటు భూమి రోడ్డు రైల్వే ఏర్పోర్ట్ అన్ని విధాల అవకాశాలు ఉన్నప్పటికీ అవకాశవాద ఆధిపత్య రాజకీయాల మధ్య పాలకుల నిర్లక్ష్యానికి గురవుతున్నదని వారు తెలిపారు అలాగే బద్వేలు నియోజకవర్గంలోని సోమశిల ఎత్తిపోతల పథకం ,ఈ ప్రాంతంలో పార్కు ,మున్సిపల్ స్టేడియం , మెడికల్ కాలేజీ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, సెంచరీ ప్లైవుడ్ ఫ్యాక్టరీలో స్థానికులకు అవకాశం,బద్వేలు నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధి కోసం, భవిష్యత్ పోరాటాలకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని వారన్నారు, సమగ్ర అభివృద్ధి సామాజిక న్యాయం సాధనే లక్ష్యంగా ఈనెల 22 నుండి 24 వరకు బద్వేలులో సిపిఐ 25వ జిల్లా మహాసభలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా 22వ తేదీ సాయంత్రం మూడు గంటలకు బద్వేలు పట్టణం మార్కెట్ యార్డ్ వద్ద నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని ఈ ప్రదర్శనకు బద్వేల్ మండలంలోని రైతుల కార్మికులు కర్షకులు ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బద్వేల్ మండల సమితి నాయకులు సుబ్బారెడ్డి తిరుమల కృప వెంకటేష్ బ్రహ్మయ్య శీను దేవి రాజశేఖర్ వీరయ్య హరి అభిరామ్ బాలయ్య సౌందర్య రామక్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డికి ఘనంగా సన్మానం

**శుభాకాంక్షలతో కడప పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శ వెంకట సుబ్బరాయుడు..**

**వల్లూరు మేజర్‌న్యూస్:** వల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ గా లేబాక నాగేశ్వర్ రెడ్డి శనివారం ప్రమాణ స్వీకారం చేశారు, ఆదివారం వల్లూరు టిడిపి కార్యాలయం నందు కడప పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శ వెంకటసుబ్బరాయుడు ఆధ్వర్యంలో అచ్చింతల ఓబాయపల్లి గ్రామ ప్రజలు (పిఏసిసి ఎస్) చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డిని గజమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా దర్శ వెంకట సుబ్బరాయుడు మాట్లాడుతూ పుత్తా కుటుంబ అభిమానిగా తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడిగా వల్లూరు మండల ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ పిలవగానే పలికే గొప్ప నాయకుడు ఆయనకు వల్లూరు మండలంలో (పిఏసిసి ఎస్) చైర్మన్ గా ఎన్నుకోవడం చాలా సంతోషకరంగా భావిస్తున్నామన్నారు, మండల పరిధిలోని నాయకులు



కార్యకర్తలు నాగేశ్వర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు..

# విద్యార్థులు సోషల్ మీడియా కార్యక్రమాలు ఉజ్వల భవిష్యత్తు కోసం ఎంచుకోవాలి..!

**చెడు దృశ్యాలు చూడడం వల్ల మీ బంగారు భవిష్యత్ పురోగతి సాధించలేరు.. – బద్వేల్ రూరల్ సీఐ నాగభూషణం – ఎస్సై శ్రీకాంత్ విద్యార్థులకు పిలుపు..**

బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్: విద్యార్థులు సోషల్ మీడియా కార్యక్రమాలు మీ బంగారు భవిష్యత్తు కోసం ఎంచుకోవాలి,చెడు దృశ్యాలు చూడడం వల్ల మీ ఉజ్వల భవిష్యత్ నాశనం అవుతుందిఅనిబద్వేల్ రూరల్ సీఐ నాగభూషణం ఎస్సై శ్రీకాంత్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకుబద్వేల్ మండల పరిధిలోని బోయినపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు సోషల్ మీడియా మరియు నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ నాగభూషణంరూరల్ ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ సోషల్ మీడియా కార్యక్రమాలు మీ బంగారు భవిష్యత్తు పునాదులు వేసే విధంగా ఉండే కార్యక్రమాల్ని చూడాలని అలా చూడడం పట్ల రానున్న రోజులలో మంచి సత్రృవర్తనతోఉన్నత శిఖరాలనుఆవరోధిస్తారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులుచిన్న వయసు నుంచే మంచి మార్గంనికి సంబంధించిన కార్యక్రమాలుపై వారికి అవగాహన కల్పిస్తే మంచి మార్గంలో నడుస్తారన్నారు. అదేవిధంగాపాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులు ఒక కుటుంబంలోని అన్నాచెల్లెళ్ల కలిసిమెలసి ఉపాధ్యాయులు చెప్పే ప్రతి అంశంపై విద్యార్థులు శ్రద్ధతో ఆలకించి వినడం వల్ల రానున్న రోజుల్లో మీకు మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.ప్రస్తుతం చిన్నారులపై



లైంగిక వేధింపులు జరుగుతున్నాయని వాటిని నివారించాలంటే చిన్నవయసులో నుంచే అమ్మాయిల శరీరాన్ని బ్యాడ్ టచ్ గుడ్ టచ్ అనే అంశంపై ఉపాధ్యాయులు ప్రత్యేక ముగా విద్యార్థినులకు వివరిస్తే వారిపై ఎవరైనా లైంగిక దాడులు చేయాలనుకుంటే వారు వెంటనే ప్రతిఘటిస్తారన్నారు.అదేవిధంగా ఎక్కువ శాతం పిల్లలు సెల్ ఫోన్ చూడడం వల్ల వారికి చూపు మందగించడం పాటు విద్యపై అంత ఆసక్తి కనపరచకుండా వారి బంగారు ఉజ్వల భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. అదేవిధంగా సోషల్ మీడియాలోని విద్యపై ఉచ్చు కార్యక్రమాలపైనే దృష్టి సారించాలని చెడు కార్యక్రమాలను చూడకుండా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్రౌన్ గ్రంథాలయ లిఫ్ట్ ఏర్పాటులో మోసం పై చర్యలు తీసుకోవాలి

**కడప టౌన్ మేజర్‌న్యూస్:** నగరంలోని ప్రసిద్ధి చెందిన సిపి బ్రౌన్ గ్రంథాలయంలో కంపెనీ కి చెందిన లిఫ్ట్ కాకుండా నాణ్యతలేని గిఫ్ట్ ఏర్పాటు చేసి మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బ్రౌన్ గ్రంథాలయ సభ్యులు డాక్టర్ బి.రామచంద్రయ్య ఒక ప్రకటనలో అధికారులను కోరారు.2018 సంవత్సరం నవంబర్ లో రూ.7.61లక్షల తో జాన్సన్ కంపెనీకి చెందిన లిఫ్ట్ ను ఏర్పాటు చేశారని చెప్పారు. సదరు లిఫ్టును బద్వేల్ కు చెందిన ఎస్.ఏ.సి. ఇన్ఫ్రా పేరుతో ఆన్లైన్ ద్వారా కొటేషన్ ను యోగివేమన విశ్వవిద్యాలయం వారికి పంపారన్నారు. జాన్సన్ లిఫ్టులు, ఎస్కలేటర్ల కంపెనీ ప్రపంచంలోనే ఒక గొప్ప సంస్థ అన్నారు. వారికి తెలియకుండా ఆ సంస్థ పేరుతో డూప్లికేట్ లిఫ్ట్ ను బ్రౌన్ గ్రంథాలయంలో ఏర్పాటు చేశారన్నారు.అప్పుడు అత్తిపల్లి రామచంద్రారెడ్డి వి.సీ.గా, చంద్రయ్య, రిజిస్ట్రార్ గా బ్రౌన్ లైబ్రరీ బాధ్యుడిగా మూల మల్లి కార్జున రెడ్డి, యూని వర్సిటీ ఇంజినీరుగా పి.సి.వెంకట రంగయ్య ఉన్నారన్నారు. కాలక్రమంలో పలుమార్లు లిఫ్ట్ సరిగా పనిచేయక వేలాది రూపాయలు దాని మరమ్మతులకు ఖర్చు చేశారన్నారు. 2024 డిసెంబర్ లో సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయ మూర్తి ఎన్.వి రమణ బ్రౌన్ గ్రంథాలయం సందర్శనకు వచ్చినప్పుడు లిఫ్ట్ పనిచేయక పోవడంతో రెండవ అంతస్తు లోని విలువైన తాళపత్ర భాండాగారాన్ని, పురాతన నాణేలను వారు దర్శించ లేకపోయారన్నారు. లిఫ్ట్ పని తీరును పలువురు జడ్జి దృష్టికి తెచ్చారన్నారు. ఈ విషయమై సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరిన ప్పుడు వాస్తవాలు బయటకు వచ్చాయన్నారు. జాన్సన్ కంపెనీకి చెందని ఒక డూప్లికేట్ లిస్టును ఏర్పాటు చేసి మోసం చేసినట్లుగా తెలిసిందన్నారు. ఇటీవల తాత్కాలిక వి.సి. గా పనిచేస్తున్న శ్రీనివాస రావు సదరు కాంట్రాక్టర్ కు నోటీసులు ఇవ్వడంతో ఉలిక్కిపడ్డ అధికారులు సదరు కాంట్రాక్టర్ తో లాలూ చీపడి కాల యాపన చేస్తూ వచ్చారని తెలిపారు.లిఫ్ట్ లో జరిగిన మోసం, కుంభకోణం పై జిల్లా ఎస్.పి. దృష్టికి తెచ్చి వెంటనే సదరు కాం ట్రాక్టర్ పై కేసు రిజిస్టర్ చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరామని ఆయన తెలిపారు

## ఇన్సాఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా రఫీ,హుస్సేన్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** శనివారం ఎగగ్రీవంగా ఇన్సాఫ్ మండల సమావేశం జరిగిన అనంతరం నూతన ఇన్సాఫ్ కమిటీ అధ్యక్షులుగా రఫీ కార్యదర్శిగా హుస్సేన్ కోశాధి కారిగా చాంద్ భాష తో పాటు 21 మంది సభ్యులతో ఏకగ్రీవ ఇన్సాఫ్ కమిటీ ఏర్పాటు చేసుకో వడం జరిగింది. భవిష్యత్తు ఉద్యమా లుగా ముస్లిం సమస్యలపై నిరంతరం పనిచేస్తామని, ముస్లిం సమస్యలు ఏమి ఉన్నా మా దృష్టికి తీసుకువస్తే అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కార దిశగా దిశగా పనిచేస్తామని మండల ప్రజలు కమిటీని ఆదరించి ముస్లిముల ఐక్యతకు, లాల్ నీల్ అన్న నినాదంతో ముందుకెళ్లి ముస్లింల సమస్యలపై విడతల వారీగా పోరాటానికి సిద్ధంగా ఉన్నామని వారు అన్నారు అలాగే ఇస్సాఫ్ కమిటీ సభ్యులు విద్యావంతులు, క్రమశిక్షణ కలిగిన, చదువుకున్న యువత ఎక్కువమంది ఉన్నందున భవిష్యత్తు ఉద్యమాలే ఇన్సాఫ్ అజెండా ముందుకు వెళ్దామని అన్నారు మండల సహాయ కార్యదర్శి రహమతుల్లా, ఖాసీం, పిరవల్లి, మధు, ఇస్మాయిల్,, అల్తాఫ్, గౌరవ అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోందని గోపవరం టిడిపి నాయకులు తెలిపారు. ఆదివారం నియోజకవర్గ శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, బచ్చల వీర ప్రతాప్ సారథ్యంలో సుపరిపాలన లో తొలి అడుగు లో భాగంగా గోపవరం పంచాయతీ నాలుగో వార్డ్ 213, 214 బూతులో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకొని మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ఈ సందర్భంగా వారు ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసు కున్నారు. ప్రజా సమస్యలు కూడా తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని స్థానిక టిడిపి నాయకులు మల్లెల భాస్కర్ రెడ్డి, జిసి పుల్ల య్య, చంద్ర మోహన్ రెడ్డి, కుళాయి రెడ్డి, గురు శశిధర్ రెడ్డి, అంగడి శ్రీను, రామలింగ రెడ్డి, డి.గంగాసుధాకర్ యాదవ్, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి..!

**బద్వేల్ పట్టణంలోజులై 30,31తేదీల్లో - ప్లీనరీ సమావేశాలు. - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి**

**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలోజులై 30,31తేదీల్లో నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలను జయప్రదం చెయ్యాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి తెలిపారు.ప్లీనరీ సమావేశాల కరపత్రాలను ఆదివారం బద్వేల్ పట్టణంలోని ఎస్సీ హాస్టల్ నందు ఎస్ఎఫ్ఐ కార్యదర్శి వీరపోగు రవి విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూరాష్ట్రంలోని విద్యా రంగంలో ఉన్నవంటి సమస్యలు పరిష్కారం కోసం భవిష్యత్తు పోరాటానికి శ్రీకారం చుట్టడం ప్రణాళిక సిద్ధం చేసి పోరాటం నిర్వహించాలని ఈ జిల్లా ప్లీనరీ సమావేశం నిర్వహించడం జరుగుతుంది. కేంద్రంలో మూడవసారి అధికారంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం విద్య వ్యవస్థ పూర్తిగా నాశనం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో దేశవ్యాప్తంగా విద్యను కాషాయకరణ ప్రైవేటీకరణ చేయడంలో ప్రయత్నం భాగంగా ఇప్పటికై దేశం ఉన్నవంటి అన్ని సెంట్రల్ యూనివర్సిటీ ఆర్ఎస్ఎస్ వాదనలను ప్రొఫెసర్స్ గా నియమకాలు చేస్తున్నారు.ఇది సరైన విధానం కాదు అదే విధంగా ప్రైవేటీకరణ చేయడంలో బిజెపి ముందు భాగంలో ఉంటుంది అందులో ప్రధానంగా రాష్ట్ర విద్య రంగం కు కేటాయించవలసిన బడ్జెట్ కేటాయించకపోవడం రాష్ట్ర ఉమ్మడి జాబితా ఉన్న విద్య హక్కులను కేంద్రంలో బిజెపి కలరాస్తుంది అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సంవత్సరం అయినప్పటికీ ఉన్న విద్యకు సంబంధించి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ 6400 కోట్లు రూపాయలు పెండింగ్ ఉన్నా వాటి గురించి రాష్ట్ర ప్రభుత్వం తమకు ఏమాత్రం పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో పాఠశాల, కళాశాల విద్యార్థులకు తల్లివందనం ఎంతమంది ఉంటే అంత మందికి ఇస్తామని చెప్పి తీరా



అధికారంలోకి వచ్చిన తర్వాత కోతలు విధించింది. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి సరికాదని తల్లికి వందనం ఎలాంటి షరతులు లేకుండా అందరికీ అమలు చేసే విధంగా చూడాలి. అదేవిధంగా పేద మధ్య తరగతి విద్యార్థులు విద్య అభ్యసిస్తున్న సంక్షేమ హాస్టల్లో దాదాపు మెస్ కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయలేదు ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ చార్జీలు నెలకు 3000 రూపాయలు పెంచాలి. అదేవిధంగా ఇప్పటి యూనివర్సిటీలో అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్న వంటి గురించి రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడటం లేదు ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి. ఈ సమస్యలను పరిష్కారం కోసం భవిష్యత్తు పోరాటాలకు ప్రణాళిక సిద్ధం చేయడానికి ఈ ప్లీనరీ సమావేశం నిర్వహించడం జరుగుతుంది.ఈ ప్లీనరీ సమావేశాలు లో విద్యార్థులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని మనవి ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకుడు శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ బద్వేల్ పట్టణ ఉపాధ్యక్షులు సుశాంత్, కమిటీ సభ్యులు రాజశేఖర్, సుదర్శన్, శివానంద్, సంతోష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు..

## నిత్య సహాయ మాత దశాబ్ద మహోత్స వేడుకలలో బిషప్‌కు ఊరేగింపు



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడ మండలం లోని శింగరా యపల్లె గ్రామంలో , 19, 20 తేదీలలో శని ఆది, వారాంలో ఓ విశ్వ జనని మీ విశ్వాసముతో మీ విజ్ఞానముతో మమ్ము విజయవంతముగా మా శింగరాయపల్లె గ్రామమును నడిపి మమ్ము కాచి, కాపాడి రానున్న కాలములో మీ మాతృత్వ ప్రేమను మాలో నింపి మీ దివ్య కుమారుడైన పునరుత్థాన క్రీస్తు దీవెనలు మా పై కురిపించమని ప్రార్థించమని దీన మనసుతో అర్థిస్తున్నామని సింగ రాయ పల్లె గ్రామ ప్రజలు కలసపాడు విశారణ గురువు రెవరెండ్ కొత్తపల్లె జోసెఫ్ మనోహర్ పిలుపు నిచ్చారు. ఆది వారం శ్రీశ్రీశ్రీ మహామణ సగినాల పాల్ ప్రకాష్ బిషప్ డి.డి. ఉదయం 10-00 గం లకు కోలాట ములతో,పుర వీధుల్లో ఊరేగింపు ఘనంగా నిర్వహించారు 11-00 గం?లకు దివ్య బలిపూజ : శ్రీశ్రీశ్రీ మహాఘణ నగినాల పాల్ ప్రకాష్ బిషప్ డీ డీ తండ్రి గారిచే దివ్య బలి పూజ నిర్వహిం చారు. తిరునాళ్లకు వచ్చిన భక్తులకు ప్రజలకు మధ్యాహ్నం అన్నదాన కార్య క్రమం నిర్వహించారు అన్నదానం దాతలు పల్లె హరి ఓబుల్ రెడ్డి, గంగ సాని ప్రసాద్ రెడ్డి మధ్యాహ్నం భజన కార్యక్రమం ఘనంగా నిర్వహి ంచారు ఈ కార్యక్రమం.కలసపాడు మండల కతోలిక భక్తులు బంధు మిత్రులు పాల్గొన్నారు

## శ్రీ రామాపురం పుణ్య క్షేత్రంలో అత్యంత వైభవోపేతంగా ఆడికృత్తిక మహోత్సవం

**నిత్య కళ్యాణ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు హోమాలు**

**కమలాపురం మేజర్‌న్యూస్:** శత అష్టోత్తర కలశాభిషేకం కావడి ఉత్సవం వైభవంగా కనులు పండగ జరిగాయి.సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రమైన ఆషాడమాస కృత్తికా నక్షత్రం రోజు కమలాపురం మండలం శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికంధర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆడికృత్తిక మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది..ఈ భువిలో ఎక్కడా లేనివిధంగా శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి నిత్య కళ్యాణం జరిగే ఆలయం ఈ క్షేత్రంలో మాత్రమే ఉండడంతో ఆడికృత్తిక నక్షత్రం రోజున సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనార్థం విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈ ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు షణ్ముఖుడిగా రెండు కంఠాలు కలిసి ఉండి ద్వికంధరుడిగా వెలిసి ఉండడంతో ఈ ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఆడికృత్తిగా మహోత్సవం రోజున పూజించడం కోసం విశేష సంఖ్యలో భక్తాదులు విరివిరిగా పాల్గొన్నారు ఉదయం నాగబంధ హోమం కాలసర్ప దోష నివృత్తి హోమం సుబ్రహ్మణ్య హోమముతో పాటు ఇతర అనేక హోమ కార్యక్రమాలు, పూజలు , శత అష్టోత్తర కలశాభిషేకం పంచామృతాభిషేకం తో పాటు అనేక రకాల పూజలు నిర్వహించారు ఘనంగా జరిగాయి.. మాడవీధులలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కావడి ఉత్సవం అత్యంత వైభవంగా జరగింది.. అలాగే మయూర వాహనంపై వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు ఊరేగింపు ఆలయ సేవకులు నిర్వహించారు



ఆలయానికి విచ్చేసే భక్తులందరికీ ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ సేవకులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు,శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు ఎక్కడా లేని రూపాలతో వెలసి ఉండడంతో స్వామి దర్శనార్థం ఆడికృతిక మహోత్సవం రోజు విశేష సంఖ్యలో భక్తులు ఆలయంలో పూజలు పెద్ద ఎత్తున భక్తులు పూజలు నిర్వహించారుసుబ్రహ్మణ్యేశ్వర ఈ ఆడికృత్తిక మహోత్సవం రోజున సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించి స్వామి అనుగ్రహం భక్తులు పొందారు వేద పండితులు సూచిస్తున్నారు,ఆలయ అర్చక స్వాములు జగదీష్ శర్మ ఆధ్వర్యంలో పూజలు మారుతీ రామ శర్మ ఆధ్వర్యంలో హోమా కార్యక్రమాలు నిర్వహించారు..

## ఘనంగా శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి అమ్మవారికి చీరె సారె కార్యక్రమం



**చెన్నూరు మేజర్‌న్యూస్:** చెన్నూరు మండల కేంద్రంలోని పడమట వీధిలో వెలసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి అమ్మవారి 96వ జయంతి ఉత్సవాలు కార్యక్ర మంలో భాగంగా ఆదివారం ఘనంగా నిర్వహి ంచారు. ఉత్సవాలలో భాగంగా వేకువ జామున నుండి అమ్మవారికి అభిషేకం,అర్చన పూజ కార్యక్ర మాలు నిర్వహి ంచారు.అనంతరం స్థానిక సరస్వతి నగర్ లో ఉన్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి చీర సారె కార్యక్రమం ప్రారంభంమైంది.ఈ కార్యక్ర మంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఆషాడ మాస చీర జాకెట్ తోపాటు పసుపు,కుంకుమ, పూలు,పండ్లు,గాజులు టెంకాయ,పిండి పదార్థాలు పూజ సామాగ్రి గంపలో పెట్టుకుని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నుంచి బ్యాండు వాయిద్యాలతో ఊరేగింపుగా పుర విధుల గుండా పడమట వీధిలో వెలసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయం వరకు ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకుని శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి అమ్మవారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో కోనసీమ ఈవెంట్స్ వారి బ్యాండ్ వాయి ద్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా అమ్మవారు ప్రత్యేక అలంక రణలో భక్తులకు దర్శన మిచ్చారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# రక్తదానం సామాజిక బాధ్యత

## డిఆర్వో ఎం.విశ్వేశ్వర నాయుడు

**కడప టౌన్ మేజర్ న్యూస్:** కడప , అన్నమయ్య జిల్లా స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా రక్త వారోత్సవాల రెండో వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా మొదటి రోజు ఆదివారం కడప నగరంలోని బాలాజీ నగర్ లో జేబీవీఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరయ్య, డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ నాగరాజు, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా డి.ఆర్.ఓ మాట్లాడుతూ రక్తదానం అనేది అత్యంత పవిత్రమైన సేవా కార్యక్రమం అన్నారు.ఒక వ్యక్తి రక్తం ఇంకొకరి ప్రాణాలను కాపాడగల శక్తి కలిగి ఉందని కావున దీని దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛంద సంస్థలు ఇంత గొప్ప కార్యాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. డిఎంహెచ్ఓ డా.నాగరాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో వర్షాకాల ప్రభావం వల్ల రక్త అవసరాలు పెరుగుతున్న వేళ స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న ఈ రక్తదాన శిబిరాలు ఎంతో సహాయపడతాయని అన్నారు. ఏ .ఆర్ డి.ఎస్.పి మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే సేవల్లో రక్తదానం ప్రత్యేక స్థానం కలిగి ఉందని ప్రతి ఒక్కరూ తమలోని బాధ్యతను గుర్తించి రక్తదానానికి ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ



వ్యవస్థాపకుడు అశోక్ ,సభ్యులు ఈశ్వరయ్య, వికసిత ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీదేవి, వెంకటనారాయణ రెడ్డి, డాక్టర్ ఓ.వి రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ రంగనాథరెడ్డి ,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, 40 మందికి పైగా రక్త దాతలు పాల్గొన్నారు.

## మానవత సేవలు ప్రశంసనీయం

**- ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి**



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న వివిధ సేవలు ప్రశంస నీయం అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసి రెడ్డి అన్నారు. ఆదివారం ఆ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలను ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి, తులసిరెడ్డి, మాజీ జడ్పీటీసీ డా.ఎస్ఎఫ్ బాషా లు హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే దిశగా మానవత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాలు ఎంతోగానే సమాజాభివృద్ధికి తోడ్పాటు అందిస్తాయని తెలిపారు. మానవ సేవే మాధవ సేవ లక్ష్యంగా కొనసాగుతున్న సేవలు మార్గదర్శకం అన్నారు. అలాగే ఆపద సమయాల్లో రక్తం అవసరం ఉన్నవారికి... రక్తదానం చేయడం ఎంతో పుణ్య కార్యక్రమని, రక్తదానం ప్రాణదానంగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యుడు ఎం.రవికుమార్ రెడ్డి, ఆ సంస్థ ఛైర్మన్ బి. చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు డా.యోగశ్వరబాబు, కావలి క్రిష్ణతేజ, డా.రంగయ్య, శ్రావణ్, చల్లా బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐయస్‌బి 9 వ జాతీయ మహాసభలను జయప్రదం చెయ్యండి

## ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్.బి 9 వ జాతీయ మహాసభలు కడప నగర వేదికగా సెప్టెంబర్ 12,13, 14 తేదీలలో జరగనున్నట్లు ఈ మహాసభలను విద్యార్థులు యువకులు, విద్యావంతులు మేధావులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని శాసనమండలి సభ్యులు ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ మహాసభలకు సంబంధించిన లోగోను ఆదివారం కడప నగరంలోని 7%ష్ట్ర% కేఫ్ మినీ హాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సమాజంలో విద్యార్థి సంఘాల పాత్ర చాలా కీలకమైనదని, విద్యారంగ సమస్యల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల పట్ల విద్యార్థి సంఘాల పోరాటాలు స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలు విద్యా సంస్థలకు విద్యార్థులకు ప్రభుత్వాలకు మధ్య వారధిలా పనిచేస్తూ నిత్యము విద్యారంగ సమస్యల పట్ల సమస్యల పోరాటాలు నిర్వహించడం హర్షనీయమని వారు కొనియాడారు. అఖిల భారత విద్యార్థి బ్లాక్ జాతీయ మహాసభలు కడప నగర వేదికగా జరుగుతున్న శుభ సందర్భంగా విద్యావంతులు మేధావులు, విద్యార్థులు యువకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలుపునిచ్చారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు పి.వి.సుందర రామరాజు మాట్లాడుతూ... నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలతో ముందుకు సాగుతున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ సోషలిజం శాంతి అభ్యుదయం అని నినాదాలతో ముందుకు సాగుతున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ 9 వ జాతి మహాసభలను జయప్రదం చేయాలని వారు విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఆహ్వాన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ మాట్లాడుతూ.... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణ విద్యకు ప్రోత్సాహం అందిస్తున్నారని, దేశంలో కార్పొరేటీకరణ కాషాయకరణ ప్రైవేటీకరణ ముందుకు సాగుతున్నాయని, ప్రభుత్వ యూనివర్సిటీలను ప్రైవేటుపరం చేస్తూ నరేంద్ర మోడీ సర్కార్ కుట్ర చేస్తుందని వారు వాపోయారు. కడప నగరంలో జరిగే జాతీయ మహాసభలలో విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం మరియు నిరుద్యోగ యువకుల కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటూ ముందుకు సాగడానికి జాతీయ మహాసభలు ఎంతగానో దోహద పడతాయని వారు తెలిపారు. 9వ జాతీయ మహాసభలను విద్యార్థులు మరియు యువకులు మేధావులు విద్యావంతులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ బి నాయకులు పాపి రెడ్డి పల్లి పృథ్వి,సగిలి రాజేంద్రప్రసాద్ మనోజ్,చిరంజీవి, విష్ణు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ రామాపురం పుణ్య క్షేత్రంలో అత్యంత వైభవోపేతంగా ఆడికృత్తిక మహోత్సవం

### నిత్య కళ్యాణ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు హోమాలు



**కమలాపురం మేజర్‌న్యూస్:** శత అష్టోత్తర కలశాభిషేకం కావడి ఉత్సవం వైభవంగా కనులు పండగ జరిగాయి.సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రమైన ఆషాడమాస కృత్తికా నక్షత్రం రోజు కమలాపురం మండలం శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికంధర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆడికృత్తిక మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది..ఈ భువిలో ఎక్కడా లేనివిధంగా శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి నిత్య కళ్యాణం జరిగే ఆలయం ఈ క్షేత్రంలో మాత్రమే ఉండడంతో ఆడికృత్తిక నక్షత్రం రోజున సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనార్థం విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈ ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు షణ్ముఖుడిగా రెండు కంఠాలు కలిసి ఉండి ద్వికంధరుడిగా వెలిసి ఉండడంతో ఈ ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఆడికృత్తిగా మహోత్సవం రోజున పూజించడం కోసం విశేష సంఖ్యలో భక్తాదులు విరివిరిగా పాల్గొన్నారు ఉదయం నాగబంధ హోమం కాలసర్ప దోష నివృత్తి హోమం సుబ్రహ్మణ్య హోమముతో పాటు ఇతర అనేక హోమ కార్యక్రమాలు, పూజలు , శత అష్టోత్తర కలశాభిషేకం పంచామృతాభిషేకం తో పాటు అనేక రకాల పూజలు నిర్వహించారు ఘనంగా జరిగాయి.. మాడవీధులలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కావడి ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది.. అలాగే మయూర వాహనంపై వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు ఊరేగింపు ఆలయ సేవకులు నిర్వహించారు ఆలయానికి విచ్చేసే భక్తులందరికీ ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ సేవకులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు,శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు ఎక్కడా లేని రూపాలతో వెలసి ఉండడంతో స్వామి దర్శనార్థం ఆడికృతిక మహోత్సవం రోజు విశేష సంఖ్యలో భక్తులు ఆలయంలో పూజలు పెద్ద ఎత్తున భక్తులు పూజలు నిర్వహించారుసుబ్రహ్మణ్యేశ్వర ఈ ఆడికృత్తిక మహోత్సవం రోజున సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించి స్వామి అనుగ్రహం భక్తులు పొందారు వేద పండితులు సూచిస్తున్నారు,ఆలయ అర్చక స్వాములు జగదీష్ శర్మ ఆధ్వర్యంలో పూజలు మారుతీ రామ శర్మ ఆధ్వర్యంలో హోమా కార్యక్రమాలు నిర్వహించారు..

# నేడు సభాభవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

## డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించు కోవచ్చునన్నారు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# నృత్యాలతో ఆకట్టుకున్న చిన్నారులు




**కడప టౌన్ మేజర్‌న్యూస్:** కడప శిల్పారామం లో సాయంత్రం విద్యుత్ కాంతుల మధ్య సాంస్కృతిక కళా వేదిక పైన సుజాత వారి సహకారం తో ముద్ర డాన్స్ బృందం వారు అచ్చ తెలుగుధనం ఉట్టి పడేవిదంగా నృత్యాలతో అలరించారు.ఈ విధమైన ప్రదర్శనలు చేయడంలో నృత్య శిక్షకురాలు విజయ శాంతి కే సాధ్యం అవుతుందని చెప్పవచ్చు. చన్నారలు శాస్త్రీయ నృత్యాలు, పల్లె జానపదాలు, సినీ నృత్యాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు .గోదారి గట్టుమీద రామచిలకవే , రాను రాను బొంబాయికి, హిందీ హిందీ సాంగ్ లతో ప్రేక్షకులను అలరించాయి ఈ కార్యక్రమం శిల్పారామం పరిపాలన అధికారి కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణ లో నిర్వహించారు.సరదాగా చిరుతిళ్ళు తింటూ ప్రజలు శిల్పారామం మొత్తం కలియతిరిగి ఉత్సాహంగా గడిపారు

# విందులో పాల్గొన్న జడ్పీ ఛైర్మన్ రామ గోవిందరెడ్డి



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్:** బ్రహ్మంగారిమఠం మండలం నేలటూరులో జరిగిన విందు లో పాల్గొన్న జిల్లా పరిషత్ ఛైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి, ఆయన రాకతో స్థానిక నాయకులు డబ్బు వాయిద్యాలతో బాణాసంచాలతో స్వాగతం సన్మానించారు. సహకార సంఘం మాజీ ఛైర్మన్ నేలటూరి సుబ్బారెడ్డి, విశ్వనాథరెడ్డి, నాగార్జున రెడ్డి, సర్పంచ్ ఓబుల్ రెడ్డి, బద్దెల శ్యామసుందర్ రెడ్డి ,బసిరెడ్డి దుగ్గిరెడ్డి , సర్పంచ్ సుదర్శన్ రెడ్డి ,జోగయ్య, యత్తపు సుబ్బారెడ్డి , కృష్ణారెడ్డి,వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్నఆంజనేయ స్వామి వద్ద కంప తొలగింపు..!

### వ్యక్తిగత కారణాలవల్ల పూజలందుకొని ఆంజనేయస్వామి - రంగంలో దిగిన విశ్వహిందూ పరిషత్, బీజేపీ నాయకులు - గ్రామ పెద్దల సమక్షంలో తంగేడుపల్లి అభయాంజనేయ స్వామికి పూజలు..



**బద్వేల్ (బి కోడూరు )మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గం బి కోడురు మండలం తంగడపల్లి గ్రామంలో దాదాపుగా 30 అడుగుల శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేయగా కొన్ని వ్యక్తిగత కారణాలవల్ల ఆంజనేయస్వామి పూజ కార్యక్రమాలు జరగగా హసన్ పూర్తిగాముళ్ళ కంపల మధ్యలో నిరుపయోగంగా ఉండడం విశ్వహిందూ పరిషత్ ఆర్‌ఎస్ఎస్ బిజెపి వారికి తెలియడంతో ఆదివారం ఆంజనేయ స్వామి పూజలు నిర్వహించే సంకల్పముతోబద్వేల్ పట్టణం శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి సాయంత్రం నాలుగు గంటల నుండి పెద్ద ఎత్తున ఆర్‌ఎస్ఎస్, బిజెపి, విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో ప్రారంభమై బి.కోడూరు మండలంలోని తంగేడుపల్లి గ్రామంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమం, పూజ కైంకార్యాలు బద్వేల్ ప్రముఖ బిజెపి నాయకులు పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో . కడప బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు తిప్పలూరు రామసుబ్బారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు, బద్వేల్ పట్టణ ఆర్‌ఎస్ఎస్ నాయకులు చెన్నం రాజు రామకోటి రాజు, సాకి ఈశ్వరయ్య, అక్కి సంజీవరెడ్డి, అక్కి రాజశేఖర్ రెడ్డి, బద్వేల్ శ్రీ సరస్వతి శిశు మందిరం ప్రధాన కార్యదర్శి పెద్ది సుధాకర్, బిజెపి పట్టణ అధ్యక్షులు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య, బద్వేల్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ బిజివేముల భాస్కర్ రెడ్డి, బిజెపి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ముఖం శ్రీనివాస కుమార్, బద్వేల్ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ చంద్రశేఖర్, చక్రపాణి ఎర్రం రెడ్డి, నరసింహ మెంటా నాగేంద్ర, బీజేవైఎం జిల్లా కార్యదర్శి అశోక్ కుమార్ రెడ్డి, వెంకట్, ఎల్ఐసి సుబ్బారావు, బద్వేలు బలిజ సంఘం అధ్యక్షులు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, విశ్వవిందు పరిషత్ గోపవరం అధ్యక్షుడు పత్తిపాటి నరసింహులు, గోపవరం విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి వేణు యాదవ్, ఆర్‌ఎస్ఎస్ నాయకులు తిరుమలరెడ్డి, కె.వి రమణ కొండారెడ్డి పాల్గొనితంగేడు పల్లె గ్రామంలో నెలకొన్న అక్కడికి చేరుకొని గ్రామ పెద్దల సహకారంతో అక్కడ నెలకొన్న సమస్యను పరిష్కరించి ఆంజనేయ స్వామి విగ్రహం ముందర వైపు ముళ్ళకంపను తొలగించారు, గత మూడు సంవత్సరాలుగా ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు జరగకుండా అలాగే ఉండిపోవడంతో ఒక్కసారిగా స్వామివారికి పూజలు ప్రారంభమైన కొన్ని నిమిషాలలోనే వరుణ దేవుడు కరుణించి 30 నిమిషాల పాటు జోరు వర్షం పడినప్పటికీ పలువురు పూజలు ఆపకుండా స్వామివారికి అంగరంగ వైభవంగా అభిషేకం, సింధూరం అర్చన, తోపాటు వివిధ రకాల ప్రత్యేక పూజలను నిర్వహిస్తూ జై హనుమాన్, జై శ్రీరామ్ అంటూ పలువురు భక్తులు స్వామివారిని స్మరించుకున్నారు, ఎట్టకేలకు ఆంజనేయస్వామి ముళ్ల కంపను తొలగించి ప్రత్యేక పూజలు నిర్వహించడం పట్ల పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు, అందరికీ ఆంజనేయ స్వామి కరుణ కటాక్షాలతో సుఖసంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు, పడి పంటలు కూడా బాగా అభివృద్ధి చెందాలని అక్కడికి వచ్చిన పలువురు నాయకులు ఆకాంక్షించారు, అనంతరం పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి పలువురు భక్తులకు ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు



